## మళ్లీ పెరిగిన బంగారం ధర!

మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర నేడు మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనీకి లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. మగువలకు బిగ్ షాక్..మళ్లీ పెరిగిన బంగారం ధర! మగువలకు బిగ్ షాక్ తగిలింది. తగ్గుతూ వస్తుంది అనుకున్న బంగారం ధర మరోసారి పెరుగుతూ బంగారం ప్రియులను నిరాశకు గురి చేసింది. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనీకి లేదు. చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. ఇక త్వరలో శ్రావణ మాసం కూడా ప్రారంభం అవుతుండటంతో చాలా మంది శుభకార్యాలు చేస్తుంటారు. దీంతో ఇప్పుడే గోల్డ్ కొనుగోలు చేయాలని భావిస్తుంటారు.


ప్రభాత సూర్య PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక www.suryaa.news

వెల రూ.5/ - పేజీలు : 8 గురువారం 10 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 64



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కేసీఆర్ నిర్ణయాలతో తీరని నష్టం



- కృష్ణా జలాల్లో కేసీఆర్ ద్రోహం వెయ్యి రెట్లు అధికం
- జగన్‌తో భారత రాష్ట్ర సమితి అధినేత అనుబంధం.. రాష్ట్రానికి తీరని నష్టం
- పదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు
- తేదీ చెబితే చర్చకు అసెంబ్లీ సమావేశాలు పెడతాం
- ఎర్రవల్లి ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీకైనా సిద్ధం.. నేనూ వస్తా
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**సూర్య న్యూస్ హైదరాబాద్**

కృష్ణా జలాల్లో కేసీఆర్ తెలంగాణకు తీరని ద్రోహం చేసి మరణశాసనం రాశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్ర పాలకులు చేసిన అన్యాయం కంటే.. ఇది వెయ్యి రెట్లు ఎక్కువన్నారు. వైఎస్ జగన్‌తో కేసీఆర్‌కు ఉన్న అనుబంధం రాష్ట్రానికి తీరని నష్టం చేసిందని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన తప్పుల్ని తమ ప్రభుత్వం సరిదిద్దుతోంటే ప్రధాన ప్రతిపక్షం ఎదురుదాడి చేస్తోందని ఆక్షేపించారు. గోదావ రి, కృష్ణా జలాలపై చర్చించేందుకు సిద్ధమని... కేసీఆర్ ఏ తేదీ చెబితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు - మిగతా2లో



## గుజరాత్‌లో ఘోరం

- కుప్పకూలిన వడోదర-ఆనంద్ వంతెన
- నదిలో పడి 13 మంది సజీవ సమాధి
- పలువురికి గాయాలు
- నదీప్రవాహంలో కొట్టుకుపోయిన పలు వాహనాలు
- ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు



## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది

- వాటర్ బాంబ్ పేలనున్నది
- సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య
- అరుణాచల్ సీఎం పెమా ఖండూ
- యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నది



## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన
- అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోంది
- రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యం

# కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం



- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- మేడిగడ్డ నుంచి నీళ్లు తరలించాలని బీఆర్ఎస్ నేతలు పదేపదే అంటున్నారు
- కానీ కాళేశ్వరం కట్టడాలు ప్రమాదకరంగా ఉన్నట్టు ఎన్డీఎస్ఏ తేల్చిం ది
- వాటిలో నీళ్లు నింపితే కూలిపోయే ప్రమాదం ఉంది...
- 44 గ్రామాలు,సమ్మక్క బరాజ్ కొట్టుకుపోతాయి

**సూర్య న్యూస్ హైదరాబాద్**

'మేడిగడ్డ బరాజ్ నుంచి నీళ్లను ఎందుకు ఎత్తిపోయడం లేదని బీఆర్ఎస్ నేతలు పదేపదే ఆరోపణలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లు, నిర్మాణం, నిర్వహణలో లోపాలున్నట్టు ఎన్డీఎస్ఏ తేల్చిం ది. ఆ కట్టడాలు ఇంకా ప్రమాదకరం గానే ఉన్నాయని, వాటిలో నీళ్లను - మిగతా2లో



## భారత రాష్ట్ర సమితి హయాంలో పోలీసులదే హవా

- ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టారు: మంత్రి వివేక్
- గాంధీభవన్‌లో 'మంత్రులతో ముఖాముఖి'లో వినతుల స్వీకరణ



## 'స్టార్‌లింక్' ఇంటర్నెట్ సేవలకు పచ్చజెండా

అనుమతులు మంజూరు చేసిన 'ఇన్-స్పేస్'

# కమిషనర్ రాకపోతే.. డీజీపీని రప్పిస్తాం




- సైబరాబాద్ పోలీసులపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆగ్రహం
- సినీ నటుడు విజయ్ దేవరకొండ కేసుపై వాదనలు
- ఏసీపీ శ్రీధర్ హాజరు కావడంపై అసహనం
- 15 రోజుల్లో కమిషనర్ వచ్చి సమాధానమివ్వాలని ఆదేశం

**సూర్య న్యూస్ హైదరాబాద్/న్యూఢిల్లీ**

'విచారణకు పోలీసు కమిషనర్ కదా హాజరు కావాల్సింది? ఏసీపీ గారూ మీరెందుకు వచ్చారు? అధికారులకు ఈమాత్రం తెలియదా?'అని సైబరాబాద్ పోలీసులపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. 15 రోజుల్లో సైబరాబాద్ పోలీసు కమిషనర్ విచారణకు స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది. ఒకవేళ ఆయన హాజరు కాకపోతే తదుపరి విచారణ తేదీకి రాష్ట్ర డీజీపీని రప్పిస్తామని హెచ్చరించింది. సినీ నటుడు విజయ్ దేవరకొండ గిరిజనులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఈ హెచ్చరిక చేశారు. ఏప్రిల్ 26న రెట్రో సినిమా - మిగతా2లో

# నిజాలు చెప్పే దమ్ము లేదు



- పీపీటీల పేరిట అజ్ఞానాన్ని చాటుకున్న సీఎం, మంత్రులు
- ఎన్నిసార్లు వాస్తవాలు చెప్పినా.. అవే తప్పుడు మాటలు
- చర్చకు పిలిచే దమ్ము లేక ప్రజాభవన్‌లో సొంత సమావేశం
- గౌరవానికి భంగం కలిగించినందుకు ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం: హరీశ్‌రావు

**సూర్య న్యూస్ హైదరాబాద్**

సాగునీటి రంగంపై చర్చకు రావాలంటూ రంకెలు వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌కు ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు ఆహ్వానించలేదని మాజీమంత్రి టి.హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మండిపడ్డారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించినందుకు స్పీకర్, శాసనమండలి చైర్మన్‌కు ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని హరీశ్‌రావు ప్రకటించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అబద్ధాల పుట్ట అంటూ - మిగతా2లో

# కేసీఆర్ నిర్ణయాలతో తీరని నష్టం

-మొదటిపేజీ తరువాయి

పెడదామని సవాల్ విసిరారు. లేదంటే ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో మాక్ అసెంబ్లీ పెట్టడానికైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. కేసీఆర్ కోరితే తాను కూడా ఫాంహౌస్‌కు వెళ్తానని స్పష్టం చేశారు. ప్రజాభవన్‌లో బుధవారం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**పబ్బులు, క్లబ్బులకు నేను వ్యతిరేకం**

"కాళేశ్వరంపై వాస్తవాల నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. వాస్తవ పరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచాం. భారత రాష్ట్ర సమితిను బతికించుకోవడానికి కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారు. నీళ్ల సెంటిమెంట్‌ను రేపుతున్నారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించా... సవాల్ చేయలేదు.నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించింది. సాగునీటిశాఖకు కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహించారు. ఒకాయన ప్రెస్‌క్లబ్‌కి వెళ్లి చర్చకు రమ్మంటూ సవాల్ చేశారు. ఆయన పేరు చెప్పడం నా స్థాయికి తగదు. నన్ను పబ్బులకు, క్లబ్బులకు పిలవద్దు. వీటికి వ్యక్తిగతంగా నేను వ్యతిరేకం.

**కేసీఆర్ నిర్ణయాలతో తీరని నష్టం**

కేసీఆర్ తప్పులు చేసి మాపై నెపం మోపుతున్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు కృష్ణా పరీవాహక ప్రాంత రైతులకు తీరని నష్టం కలిగించాయి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీరని నష్టం వాటిల్లింది. కృష్ణా ప్రాజెక్టులను పూర్తి చేసి ఉంటే... మనం వదిలితేనే ఆంధ్రప్రదేశ్‌కు జలాలు వెళ్లేవి. కేసీఆర్ తీరుతోనే కృష్ణా జలాల్లో ఏపీ దోపిడీ చేస్తోంది. ఈ విషయం అడుగుదామంటే.. ఆయన అసెంబ్లీకి రావడం లేదు. ఇది ప్రజాభవన్... కోట కాదు... ఎవరైనా ధర్మగంట కొడితే ప్రభుత్వం స్పందిస్తుంది... పరిష్కరిస్తుంది. భారత రాష్ట్ర సమితి హయాంలో ధర్మగంట తొలగించారు. ధర్నాచౌక్ తొలగించారు. ప్రజాభవన్‌లో సమావేశం అంటే.. హరీశ్‌కు అభ్యంతరమెందుకు? మంత్రి శ్రీధర్‌బాబుకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు.

**బేసిన్లు, భేషజాలు లేవంటూ అన్యాయం**

కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. గోదావరిలో 3,000 టీఎంసీల నీళ్లు సముద్రంలో పోతున్నాయన్నారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవంటూ... గోదావరి నుంచి కృష్ణా బేసిన్, అక్కడి నుంచి పెన్నా బేసిన్‌లోని ప్రకాశం, నెల్లూరు తరలించుకోవచ్చని చెప్పారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని నాడు కేసీఆర్ అన్నారు. జగన్‌ను హైదరాబాద్‌కు పిలిచి సూచనలు, సలహాలివ్వడంతో పాటు జీఓలు, టెండర్లు ఇచ్చేలా సహకరించారు. వారిద్దరి అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం కలిగించింది. కృష్ణా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు తెచ్చుకుంటున్నాం. హైదరాబాద్‌లో ఏపీవాసులు దాదాపు 20 శాతం మంది ఉన్నారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీటి జలాలు కేటాయించిన తర్వాత- మిగిలిన జలాల్ని పరీవాహక ప్రాంతం ప్రకారం పంపకాలు చేసి ఉంటే బాగుండేది. కానీ, కేసీఆర్ అలా ప్రయత్నించలేదు. కృష్ణా, తుంగభద్ర నదీ జలాలు... ముందు తెలంగాణలో అడుగుపెడతాయి. ఇక్కడ ఆ నీళ్లను ఒడిసిపడితే... తెలంగాణ వదిలేతేనే ఏపీకి వెళ్లేవి. రాయలసీమకు వెళ్లిన నీటిని దోపిడీ చేసే అవకాశాన్ని ఏపీకి కేసీఆర్ ఇచ్చారు. జూరాల నుంచి నీళ్లు తెలంగాణకు తెచ్చుకుని ఉంటే.. ఏపీ ప్రభుత్వం నీళ్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండేది కాదు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు అంచనాలను భారత రాష్ట్ర సమితి హయాంలో బాగా పెంచేశారు. ఆ ప్రాజెక్టు నుంచి వచ్చే నీళ్లను తగ్గించారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి ఏపీ నాలుగు టీఎంసీలకు బదులు 10 టీఎంసీలకు పెంచుకుని నీళ్లను తీసుకెళ్తోంది. 2 టీఎంసీల నీటిని తీసుకెళ్లే పాలమూరు-రంగారెడ్డిని కేసీఆర్ ఒక టీఎంసీకి తగ్గించారు. కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. ఫలితంగానే మన హక్కులు కోల్పోయాం. రూ.వెయ్యి కోట్లు ఖర్చుపెడితే పూర్తయ్యే.. 3.64 లక్షల ఎకరాలకు నీరిచ్చే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పడావు పెట్టారు. జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. గోదావరిని కృష్ణా, పెన్నా బేసిన్‌కు తరలించాలన్న కేసీఆర్.. రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు గోదావరి జలాలు రాకుండా చేశారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ దగ్గరకు వెళ్తే... 11 ప్రాజెక్టులకు కేంద్రం నిధులిస్తే తెలంగాణ ఖర్చు పెట్టలేదన్నారు. ఆదాయం రాదు కాబట్టే వాటిపై కేసీఆర్ దృష్టి పెట్టలేదు.

**అసెంబ్లీలో కూలంకషంగా చర్చిద్దాం**

ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నిర్ణయాలపై.. తొమ్మిదిన్నరేళ్ల భారత రాష్ట్ర సమితి హయాంపై.. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలపై కూలంకషంగా చర్చిద్దాం. ప్రజలకు వివరిద్దాం. సభా నాయకుడిగా హామీ ఇస్తున్నా. ఎవరి గౌరవానికీ భంగం కలగనీయం. ఎలాంటి గందరగోళం లేకుండా సభను నిర్వహించే బాధ్యత నాది. అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సాదరంగా ఆహ్వానం పలుకుతున్నా. నిపుణుల్ని పిలుద్దాం. రైతుల శాశ్వత హక్కుల్ని కాపాడుదాం. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలని, ఆయన ప్రజాజీవితంలో ఉండాలని నేనంటుంటే.. మా నాయన రారని ఆయన కుమారుడు అంటున్నారు. వారి కుటుంబంలో సమస్యలుంటే మేమేం చేయాలి? అన్న, చెల్లె, బావ, బామ్మర్ది పంచాయితీ ఉంటే.. కుటుంబ, కులపెద్దలతో మాట్లాడి తేల్చుకోవాలి.

**కృష్ణా, గోదావరి జలాల్ని ఎవరికీ తాకట్టు పెట్టబోం**

తెలంగాణ హక్కులను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి ఇష్టానుసారం మాట్లాడటం సరికాదు. అవసరమైతే సూచనలు, సలహాలివ్వాలి. అహంకారంతో మాట్లాడేవారికి మా ఎమ్మెల్యే మందుల సామేలు చాలు. కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ హక్కులను ఎవరికీ తాకట్టు పెట్టబోం. ఇక్కడి ప్రజల హక్కులకు వ్యతిరేకంగా ఎవరు నిలబడినా.. చివరకు ఆ దేవుడు నిలబడినా కొట్లాడతాం. బనకచర్లపై పర్యావరణ మంత్రిత్వశాఖ వద్ద మా అభ్యంతరాలను లేవనెత్తడంతోనే ఏపీ ప్రభుత్వ దరఖాస్తును తిప్పిపంపించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఫాంహౌస్‌కు మంత్రుల బృందాన్ని పంపిస్తా**

కేసీఆర్ ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తాం. ఆరోగ్యం సహకరించకపోతే.. కుర్చీ వేసుకుని కూర్చోండి. మంత్రుల బృందాన్ని పంపిస్తా. ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే చర్చపెడదాం. మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. మీ అనుభవంతో సూచనలు చెబితే స్వీకరిస్తాం. అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ అనుమతితో నిపుణులను కూడా పిలిపిస్తాం. అన్ని పార్టీల సూచనలు తీసుకుంటాం. చర్చలో ముఖ్యమంత్రి కూడా ఉండాలని పెద్దాయన కోరుకుంటే ఫాంహౌస్‌కు నేనూ వస్తా. నాకేం భేషజాల్లేవు.

**వరద జలాల్లో వాటాలు లెక్కకడదాం**

వరద జలాలను తీసుకెళ్తున్నామని ఏపీ సీఎం అంటున్నారు. ఎవరికెంత వాటానో లెక్క తేల్చుకున్న తరువాత తొలుత మేం ప్రాజెక్టులు కట్టుకుంటాం. ఆ తరువాతే దిగువన మీరు కట్టుకోవాలి. ఎవరు ఏ ప్రాజెక్టులు కట్టాలనుకుంటున్నారో.. గోదావరి బోర్డు వద్ద కూర్చుని మాట్లాడుకుందాం.

# కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం

-మొదటిపేజీ తరువాయి

నింపవద్దని సూచించింది. బరాజ్‌లలో నీళ్లు నింపితే అవి కూలిపోయి దిగువన ఉన్న 44 గ్రామాలతో పాటు సమ్మక్క సారక్క బరాజ్ కొట్టుకుపోతాయ్. భద్రాచలం ఆలయం, పట్టణం ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. బరాజ్‌లు కూలితే ఎవరు బాధ్యులు?'అని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ కృష్ణా జలాల అక్రమ తరలింపు, తప్పుడు నిర్ణయంతో తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం అనే అంశాలపై బుధవారం ప్రజాభవన్‌లో ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మాట్లాడారు.




**కమీషన్ల కక్కుర్తితో కాళేశ్వరం**

'రూ.38 వేల కోట్ల అంచనాలతో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కక్కుర్తితో రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించింది. నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పడం వల్లే తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బరాజ్‌ను తరలించినట్టు బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వాదనలో నిజం లేదు. నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ చెప్పలేదు. ప్రాణహిత కింద 16.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందేది. అదనంగా 2 లక్షల ఎకరాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి వ్యయాన్ని నాలుగింతలు పెంచారు. ఐదేళ్లలో మేడిగడ్డ నుంచి 165 టీఎంసీలను గత ప్రభుత్వం తరలించింది. ఏడాదికి సగటున 13 టీఎంసీలతో కొత్తగా 1.4 లక్షల ఎకరాలకే సాగునీరు అందించింది..'అని ఉత్తమ్ చెప్పారు.

**బీఆర్ఎస్ పాలనలోనే ఏపీ సామర్థ్యం పెరిగింది..**

'ఉమ్మడి రాష్ట్రంతో పోల్చితే బీఆర్ఎస్ పాలనలోనే శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి ఏపీ అక్రమ నీటి తరలింపు సామర్థ్యం రోజుకు 47,850 క్యూసెక్కుల (4.1 టీఎంసీలు) నుంచి 1,11,400 క్యూసెక్కుల (9.6 టీఎంసీలు)కు పెరిగింది. 2019 మే, 2020 జనవరి, జూన్‌లో నాటి ఏపీ సీఎం జగన్, తెలంగాణ సీఎం కేసీఆర్‌తో గోదావరి, కృష్ణా జలాల వినియోగంపై జరిపిన చర్చల ఫలితమే ఇది.

2004%-% 14 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి ఏపీ బేసిన్ వెలుపలి ప్రాంతాలకు మొత్తం 727 టీఎంసీలను తరలించుకుపోగా, తెలంగాణ ఏర్పడ్డాక బీఆర్ఎస్ పాలనలో 2014%-%2023 మధ్యకాలంలో ఏకంగా 1,200 టీఎంసీలను తరలించుకుపోవడం నిర్ఘాంతపరిచే అంశం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024%-%25లో 286 టీఎంసీల కృష్ణా జలాలను వినియోగించాం.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఇదే అత్యధికం. బీఆర్ఎస్ పాలనలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యం 44 వేల క్యూసెక్కుల నుంచి 92 వేలకు, మల్యాల లిఫ్టు సామర్థ్యం 3,850 క్యూసెక్కుల నుంచి 6 వేలకు, ముచ్చుమర్రి లిఫ్టు సామర్థ్యం 3,850 క్యూసెక్కుల నుంచి 6,300 క్యూసెక్కులకు పెరిగింది. రాయలసీమకు రోజూ 12,600 క్యూసెక్కుల (1.09 టీఎంసీలు)ను అక్రమంగా తరలించుకునే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుంది..'అని ఉత్తమ్ వివరించారు.

**34% నీళ్లు చాలని రాసిచ్చారు..**

'బచావత్ ట్రిబ్యునల్ ఉమ్మడి ఏపీకి గంపగుత్తగా కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు (34 శాతం) సరిపోతాయంటూ, ఏపీకి పదేళ్ల పాటు 512 టీఎంసీలు (66 శాతం) ఇచ్చేందుకు.. 2016 సెప్టెంబర్‌లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌లు అంగీకారం తెలిపారు. మా ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్.. కృష్ణా జలాల్లో మాకు 71 శాతం వాటా ఇవ్వాలని కోరుతూ కేంద్ర జల సంఘానికి లేఖ రాశారు. పరీవాహక ప్రాంతం, సాగుకు యోగ్యమైన భూమి, కరువును పరిగణనలోకి తీసుకుని తెలంగాణకు 575 టీఎంసీలు (71 శాతం), ఏపీకి 236 టీఎంసీలు(29 శాతం) కేటాయించాలని జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపిస్తున్నాం..'అని మంత్రి తెలిపారు.

**నాగార్జున సాగర్ ఆయకట్టుకు ప్రమాదం**

శ్రీశైలం జలాశయంలో 797 అడుగుల లోతు నుంచి నీళ్లను తరలించడానికి ఏపీ చేపట్టిన రాయలసీమ లిఫ్టు స్కీమ్‌తో నాగార్జునసాగర్ ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఉత్తమ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రెండు రాష్ట్రాల సీఎంలతో 2020 ఆగస్టు 5న కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించతలపెట్టగా, ఆ సమావేశాన్ని వాయిదా వేయాలని నాటి సీఎం కేసీఆర్ కేంద్రాన్ని కోరారన్నారు. అప్పట్లో రాయలసీమ లిఫ్టుకు ఏపీ పిలిచిన టెండర్లకు సహకరించడానికే ఈ కుట్ర చేశారని ఆరోపించారు.

## కొరత సృష్టిస్తే కఠిన చర్యలు: మంత్రి తుమ్మల

హైదరాబాద్



రాష్ట్రంలో యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, అధిక ధరలకు విక్రయించినా, ఇతర ఎరువులతో ముడిపెట్టి అమ్మేందుకు యత్నించినా డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్రం కేటాయించిన ఎరువులను సకాలంలో తెప్పించేందుకు నిరంతరం అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. రాష్ట్రంలో ఎరువుల పంపిణీపై ఆయన బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ " ప్రస్తుతం పంటలు ఆరంభ దశలో ఉన్నాయి. రాష్ట్రంలో రైతుల అవసరాల మేరకు నిల్వలున్నాయి. ఏ డీలరైనా, సొసైటీ నిర్వాహకులైనా యూరియా బస్తాను నిర్ణీత ధరలకే, ఎలాంటి లింక్ లేకుండా విక్రయించేలా ఆదేశించాం. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన కేటాయింపుల మేరకు సరఫరా జరగడం లేదు. ఈ విషయాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. సీఎం రేవంత్‌రెడ్డి కూడా దిల్లీలో కేంద్ర మంత్రి నడ్డాని కలిసి రాష్ట్రానికి కేటాయించిన విధంగా యూరియా, నెలవారీ ప్రకటించిన ప్రణాళిక ప్రకారం ఇవ్వాలని కోరారు. కేంద్ర మంత్రి హామీ మేరకు సరిపడా ఎరువులు త్వరలోనే రాష్ట్రానికి అందుతాయని ఆశిస్తున్నాం. అన్నదాతలు తమకు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలి. జులైలో ఇప్పటికే 86 వేల టన్నుల బస్తాలు రైతులు కొనుగోలు చేశారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే 25 వేల టన్నులు అధికం" అని తుమ్మల చెప్పారు.

## కమిషనర్ రాకపోతే.. డీజీపీని రప్పిస్తాం



-మొదటిపేజీ తరువాయి

వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. భారత్, పాక్ మధ్య సమస్యను ప్రస్తావించే క్రమంలో గిరిజనులను కించపర్చే అర్థం వచ్చేలా పలు వ్యాఖ్యలు చేశారు. దీనిపై గిరిజన సంఘం నాయకుడు అశోక్‌కుమార్ రాథోడ్ రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో పోలీసులు విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో అశోక్ కుమార్ రాథోడ్ జాతీయ ఎస్టీ కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేయటంతో కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ బుధవారం విచారణ చేపట్టారు. విచారణకు పోలీస్ కమిషనర్ కాకుండా మాదాపూర్ ఏసీపీ శ్రీధర్ హాజరు కావటంతో ఆగ్రహం వ్యక్తంచేశారు. 'లక్షల మందిని ప్రభావితం చేసే ఒక నటుడు ఒక వర్గాన్ని కించపర్చేలా ఎలా మాట్లాడతారు? ఆయన వ్యాఖ్యలపై మీరు కేసు నమోదు చేశారు బాగానే ఉంది. ఈ రోజు (బుధవారం) విచారణకు పోలీసు కమిషనర్ హాజరు కావాలని మేం నోటీసులు ఇచ్చాం కదా? ఆయన కదా హాజరు కావాల్సింది? మీరెందుకు వచ్చారు?'అని నిలదీశారు. మరో 15 రోజుల్లో విచారణకు కమిషనర్ హాజరై హీరో విజయ్ దేవరకొండపై తీసుకున్న చర్యలను వివరించాలని ఆదేశించారు. ఆ రోజు కమిషనర్ రాకపోతే డీజీపీని రప్పిస్తామని హెచ్చరించారు.

## భారత రాష్ట్ర సమితి హయాంలో పోలీసులదే హవా




హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి హయాంలో పదేళ్లు తెలంగాణలో పోలీసుల హవా నడిచిందని రాష్ట్ర గనులు, కార్మిక శాఖల మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమ కేసులు పెట్టేవారని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి'లో వివేక్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. అనంతరం ఫిషరీస్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'గత భారత రాష్ట్ర సమితి పాలనకు పూర్తి భిన్నంగా కాంగ్రెస్ పాలన సాగుతుంది. ప్రజలు నేరుగా మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకొనే అవకాశం కల్పించాం' అని వివేక్ అన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందిస్తూ.. 'మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో ఎలాంటి విభేదాలు లేవు. 119 నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేనే రాజు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యేకు సహాయం చేయడమే మంత్రి పాత్ర. పార్టీ కోసం కష్ట పడ్డవారికి సముచిత న్యాయం చేస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు' అని వివేక్ తెలిపారు.

# నిజాలు చెప్పే దమ్ము లేదు

-మొదటిపేజీ తరువాయి

బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం సవాలులో నిజాయితీ ఉంటే బీఆర్ఎస్‌ను కూడా ఆహ్వానించి ఉండేవారన్నారు. 'ఐదు దశాబ్దాలుగా తెలంగాణ నీటి హక్కులను కాలరాసి, గోదావరి, కృష్ణాలో తెలంగాణ వాటాను ఆంధ్రకు అప్పజెప్పిన కాంగ్రెస్‌ను కొట్టేందుకు ఎన్ని కొరడాలైనా సరిపోవు. బనకచర్ల ద్వారా ఏపీకి గోదావరి, కృష్ణా నీళ్లను ధారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్న సీఎం రేవంత్‌ను ఎన్ని కొరడా దెబ్బలు కొట్టాలో చెప్పాలి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ పేరిట కాంగ్రెస్ చెబుతున్న అబద్ధాలతో సీఎం రేవంత్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ తమ అజ్ఞానాన్ని మరోమారు బయటపెట్టుకున్నారు. ప్రతిపక్షాల మీద నిందారోపణలు చేయడానికి ఇంత నీచమైన స్థాయికి దిగజారడాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకుంటోంది. సీఎం, మంత్రులు చెబుతున్న అబద్ధాలను అసెంబ్లీ లోపలా, బయటా అనేకసార్లు సాక్ష్యాధారాలతో సహా వివరించాం. అయినా కుక్క తోక వంకర అన్నట్టు పదే పదే చెప్పిన అబద్ధాలు చెబుతూ నిజాలుగా భ్రమింపచేసే కుట్రలకు పాల్పడుతుండటం సిగ్గుచేటు'అని హరీశ్ విమర్శించారు.

**పాలమూరు%-%రంగారెడ్డిపై కుట్రలు**

'ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును పక్కనబెట్టి రంగారెడ్డి, నల్లగొండ ప్రాంతాలను విస్మరించామని విభజన చట్టం చూపుతూ రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నాడు. పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా 12.30 లక్షల ఆయకట్టుకు నీళ్లు ఇచ్చే విషయం గురించి దాచిపెట్టే కుట్ర చేస్తుండు. ఉమ్మడి రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇచ్చిందని పచ్చి అబద్ధాలు చెబుతున్న రేవంత్‌రెడ్డి దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలి. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనం వల్లనే ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు మూలనపడింది. ప్రాణహిత%-%చేవెళ్ల తరహాలోనే మేడిగడ్డ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకుండా పండ బెడుతున్నారు. కేవలం 7 టీఎంసీల సామర్థ్యమున్న జూరాలపై అదనంగా రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోసే పాలమూరు ప్రాజెక్టు భారం మోపడం సాధ్యం కాదని రేవంత్‌రెడ్డికి తెలియదా.. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడక ముందే ఒప్పుకొని కాంగ్రెస్ మరణ శాసనం రాయడం వల్లే తెలంగాణ శిక్ష అనుభవిస్తోంది'అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**నేడు పీసీ ఘోష్ కమిషన్ వద్దకు హరీశ్‌రావు**

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పీసీ ఘోష్ కమిషన్‌ను గురువారం ఉదయం 11 గంటలకు మాజీ మంత్రి హరీశ్‌రావు కలవనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి మరింత అదనపు సమాచారం అందించేందుకు హరీశ్ సమయాన్ని కోరారు. ఆయన విజ్ఞప్తి మేరకు గురువారం ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్లో కలవడానికి కమిషన్ సమయం ఇచ్చింది.

# గుజరాత్‌లో ఘోరం

**వడోదర**

ప్రధాని నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దాదాపు నాలుగు శతాబ్దాల క్రితంనాటి పాత వంతెన కుప్పకూలిన ఘటనలో 13 మంది వాహనదారులు జలసమాధి అయ్యారు. నదీప్రవాహంలో పడి ప్రయాణికులతోసహా ట్రక్కులు, వ్యాన్‌లు, ఆటో, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. దీంతో ఎన్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది యుద్ధప్రాతిపదికన గాలింపు చర్యలు చేపట్టారు. మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు వడోదర జిల్లాలోని మహీసాగర్ నదిపై నిర్మించిన గంభీర వంతెన కూలడంతో ఈ ఘోరం జరిగింది. పద్రా పట్టణ సమీపంలో నిర్మించి ఈ వంతెన కూలడంతో వడోదర, ఆనంద్ నగరాల మధ్య సంబంధాలు పూర్తిగా తెగిపో యాయి.

నదీ ప్రవాహంలో నిర్మించిన రెండు పిల్లర్ల మధ్యలోని శ్లాబులు పూర్తిగా కుప్పకూలడంతో ప్రమాదతీవ్రత ఎక్కువగా ఉందని వడోదర రూరల్ ఎస్పీ రోహన్ ఆనంద్ చెప్పారు. నదిలో పడగా నే కొందరిని స్థానికులు కాపాడారు. రక్షించిన వారిలో గాయాలపాలైన వారిని ఆస్పత్రులకు తరలించారు. బ్రిడ్జ్ కూలడంతో ఒక ట్యాంకర్ కొనకు వేలాడుతూ ప్రమాదకరంగా మారింది. దీంతో 4 గంటలపాటు శ్రమించి వెనక్కిలాగారు. కానీ అందులోని డ్రైవర్ ఆచూకీ గల్లంతైంది.



**బిడ్డను కాపాడాలంటూ తల్లి రోదన**

బ్రిడ్జి కూలినప్పుడు కొన్ని వాహనాలు నది ప్రవాహం మధ్యలో పడి కొట్టుకుపోతే మరికొన్ని ఒడ్డు వైపున పడిపోయాయి. అప్పుడు ఒక ప్రయాణికుడు కారుతోసహా నదినీటిలో చిక్కుకు పోయాడు. అతని తల్లి మాత్రం క్షేమంగా బయటపడింది. నడుం లోతు ఉన్న నీటిలో నిలబడి ఒడ్డు వైపున్న స్థానికులను తల్లి ఏడుస్తూ వేడుకుంటున్న వీడియో చూపరులను కంటతడి పెట్టించింది. "నా బిడ్డ ఇందులో ఇరుక్కుపోయాడు. నది నీటిలో మునిగిపోయి విలవిల్లాడిపోతున్నాడు. కాపాడండయ్యా" అంటూ ఆమె దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్న వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ అవుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం ఆ మహిళ తన భర్త, కుమారుడు, కుమార్తె, అల్లుడితో కలిసి కారులో బాగ్దానాకు వెళ్తోంది. కారు నీటిలో పడినప్పుడు వెనకవైపు అద్దం పగలగొట్టి బయ టపడింది. కుమారుడు మాత్రం నదిలో మునిగిన వాహనంలో ఇరుక్కుపోయాడు.

**దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ప్రధాని మోదీ**

దుర్ఘటన వార్త తెల్సి మోదీ, రాష్ట్ర సీఎంభూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ప్రధాని సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు తలో రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగా త్రులకు తలో రూ.50వేల సాయం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు తలో రూ.4 లక్షలు ఇస్తామని సీఎం చెప్పారు. ప్రమాద ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న వేళ వంతెన కూలడంతో ఇలాంటి పాత వంతెన పటిష్టతపై సమీక్ష జరపాలని రాష్ట్ర అధికారులకు ప్రధాని సూచించారు. 1981లో వంతెన నిర్మాణాన్ని మొదలెట్టి 1985లో వాహన రాకపో కలకు అందుబాటులోకి తెచ్చారు. మరమ్మతులు ఎప్పటికప్పుడు చేయిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. 23 పిల్లర్లతో నదిపై 900 మీటర్ల పొడవునా బ్రిడ్జిని నిర్మించారు. అయితే వడోదర, ఆనంద్ నగరాలను కలిపే ఏకైక వంతెన కావడంతో దీనిపై వాహన రద్దీ ఎక్కువై పాడైందని స్థానికులు చెబుతున్నారు. కొత్త వంతెన కోసం మూడు నెలల క్రితమే రూ.212 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని తెలు స్తోంది. వంతెన పరిస్థితి దారుణంగా ఉందని, రాకపోకలను నిలిపివేయాలని 2017లోనే కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

**పట్నా:** బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిలోనూ మహిళలకు 35% రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. బిహార్‌లో శాశ్వత నివాసితులు అయిన మహిళలకు ఇది వర్తిస్తుందని తెలిపారు. "అన్ని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో అన్ని వర్గాలు, స్థాయిలు, రకాల పోస్టులకు ప్రత్యక్ష నియామకాల్లో బిహార్‌కు చెందిన మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా 35% రిజర్వేషన్ అందిస్తాం" అని నితీష్ కుమార్ అన్నారు. అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యమని ఎక్స్ వేదికగా ఆయన ప్రకటించారు. పట్నాలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకుంది.



**కొత్తగా యువజన కమిషన్**

అంతేకాదు.. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ సహకారాన్ని మరింత పెంచుతూ కొత్తగా బిహార్ యువజన కమిషన్ (%దీఅష్ఘుతీ ¯శీబ్ష్ర జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటు చేయనున్నట్లు నితీష్ ప్రకటించారు. 'బిహార్ యువతకు శిక్షణ ఇచ్చి మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించి.. సమర్థులుగా మార్చడానికి మా ప్రభుత్వం బిహార్ యువజన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలపడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. దీనికి ఈరోజు మంత్రివర్గం ఆమోదం తెలిపింద'ని నితీశ్ తెలిపారు.

**యువత అభ్యున్నతికి తోడ్పాటు..**

బిహార్ యువజన కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్, ఇద్దరు వైస్-చైర్‌పర్సన్‌లు, ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా 45 ఏళ్లలోపు వారే ఉంటారు. రాష్ట్రంలోని ప్రైవేట్ రంగ ఉద్యోగాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత లభించేలా కమిషన్ పర్యవేక్షిస్తుంది. రాష్ట్రం వెలుపల చదువుతున్న లేదా ఉద్యోగం చేస్తున్న బిహార్ విద్యార్థులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు పాటు పడుతుంది. రాష్ట్రంలోని యువత సాధికారత, సంక్షేమానికి సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

## నా పాలనకుగాను.. నాకు నోబెల్ బహుమతి రావాలి




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు నోబెల్ బహుమతి రావాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం అడ్డంకులు సృష్టించినప్పటికీ ఢిల్లీ ప్రజలకు మంచి పాలన అందించినట్లు తెలిపారు. దీనికిగాను నోబెల్ బహుమతికి తాను అర్హుడని అన్నారు. పంజాబ్‌లోని మొహాలిలో జరిగిన బహిరంగ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'మా ప్రభుత్వం ఢిల్లీలో అధికారంలో ఉన్నంత కాలం పని చేయడానికి అనుమతించనప్పటికీ మేం పనిచేశాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఢిల్లీలో చేసిన పనులు, పరిపాలనకు నోబెల్ బహుమతి పొందాలని నేను భావిస్తున్నా' అని అన్నారు. కాగా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాపై అరవింద్ కేజ్రీవాల్ మడిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆప్ పథకాలు గాడితప్పేలా వ్యవహరించారని విమర్శించారు. 'ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఢిల్లీలో మొహల్లా క్లినిక్‌లను ఆప్ నిర్మించిందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ వ్యక్తులు తమ బీజేపీ పాలిత మున్సిపల్ కార్పొరేషన్‌కు బుల్డోజర్లను పంపి ఐదు మొహల్లా క్లినిక్‌లను కూల్చివేశారు. వారికి ఏమి లభించింది? మున్సిపల్ కార్పొరేషన్ అన్ని ప్రభుత్వ మొహల్లా క్లినిక్‌లను కూల్చివేసింది' అని అన్నారు. మరోవైపు దేశ రాజధానిలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు నెలల్లో ఢిల్లీలో పరిస్థితి దిగజారిందని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. మొహల్లా క్లినిక్‌లను మూసివేశారని ఆరోపించారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీరును తమ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వంలో ఈ పథకాలు గాడితప్పడంతో ఢిల్లీ ప్రజలు ఆప్ ప్రాముఖ్యతను గ్రహిస్తున్నారని అన్నారు.

## సీఎం మార్పు ఊహాగానాల వేళ.. ప్రియాంక గాంధీతో డీకే భేటీ



దిల్లీ: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం ఎంతకీ తెగట్లేదు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. సీఎం కావాలనే తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డీకే శివకుమార్ బహిరంగంగానే పలు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో సీఎం మార్పు అంశంపై మళ్లీ కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శివకుమార్ బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. రాష్ట్రంలో సీఎం మార్పుపై ఊహాగానాలు వస్తున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు త్వరలో సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కర్ణాటకలో రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. ఐదేళ్ల పాలనలో మొదటి రెండున్నరేళ్లపాటు సిద్ధరామయ్య సీఎంగా ఉంటారని, ఆ తర్వాతి రెండున్నరేళ్లు డీకేను ముఖ్యమంత్రి చేయాలని వారు ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే త్వరలో శివకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారని ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. శివకుమార్ సైతం ముఖ్యమంత్రి కావాలనే కోరికతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం పదవిని ఆశించడంలో తప్పులేదు కదా.. అంటూ తన కోరికను పరోక్షంగా మరోసారి బయటపెట్టారు. దీంతో ముఖ్యమంత్రి పీఠంపై కర్ణాటక రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

## 'స్టార్‌లింక్' ఇంటర్నెట్ సేవలకు పచ్చజెండా

**న్యూఢిల్లీ**

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారథ్యంలోని 'స్టార్‌లింక్' ఇంటర్నెట్ సేవల సంస్థకు భారత్‌లో ద్వారాలు తెరచుకున్నాయి. ఇంటర్నెట్ సేవలు అందించేందుకుగాను సంస్థకు కీలక అనుమతులు వచ్చాయి. భారత్‌లో వాణిజ్యపరంగా ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు మొదలుపెట్టేందుకు అవసరమైన అనుమతులను భారత అంతరిక్ష సేవల నియంత్రణ సంస్థ అయిన 'ఇండియన నేషనల్ స్పేస్ అథరైజేషన్ అండ్ ప్రమోషన్ సెంటర్(ఇన్%-%స్పేస్)' మంజూరు చేసింది. 2022 నుంచి వాణిజ్య లైసెన్స్ పొందేందుకు ఎదురుచూస్తున్న ఈ సంస్థకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. టెలికాం విభాగం నుంచి గత నెలలో స్టార్‌లింక్ అనుమతులు పొందిన విషయం తెల్సిందే. తాజాగా అంతరిక్ష సేవల నియంత్రణ సంస్థ నుంచి కూడా అనుమతులు రావడంతో స్టార్ లింక్‌కు మార్గం సుగమమైంది.

## 'రిటైర్మెంట్' తర్వాత.. అమిత్ షా ప్లాన్ ఇదేనా?

**ఇంటర్నెట్ డెస్క్**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.


## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది..

**ఇటానగర్:** అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో మెగా డ్యామ్‌ను చైనా నిర్మిస్తున్నదని ఆ రాష్ట్ర సీఎం పెమా ఖండూ తెలిపారు. ఆ వాటర్ బాంబ్ పేలనున్నదని అన్నారు. సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య అని ఆందోళన వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ సంచలన విషయాన్ని పెమా ఖండు బయటపెట్టారు. యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నదని తెలిపారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయకపోవడమే దీనికి కారణమని అన్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో చైనా నిర్మిస్తున్న మెగా డ్యామ్‌ను అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా కట్టాల్సి ఉందని సీఎం పెమా ఖండూ తెలిపారు. అయితే చైనాను నమ్మలేమని, అది ఏం చేస్తుందో ఎవరికీ తెలియదని చెప్పారు. చైనా నుంచి ఎదురయ్యే సైనిక ముప్పు కంటే చాలా పెద్ద సమస్యగా తనకు అనిపిస్తున్నదని అన్నారు. మరోవైపు 137 బిలియన్ల డాలర్ల వ్యయంతో 60,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ ఆనకట్టను చైనా కట్టడం వల్ల అరుణాచల్‌లోని తెగలకు, అస్తిత్వానికి, జీవనోపాధికి ముప్పు కలుగుతుందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది చాలా తీవ్రమైనది. ఎందుకంటే చైనా దీనిని ఒక రకమైన 'వాటర్ బాంబు'గా కూడా ఉపయోగించుకోవచ్చు' అని అన్నారు. ఒకవేళ అంతర్జాతీయ నిబంధనలను చైనా పాటిస్తే ఈ డ్యామ్ వల్ల భారత్‌కు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అయితే చైనాను ఎవరూ నమ్మలేరని అన్నారు.

## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'

ఇంటర్నెట్ డెస్క్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశుసంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.

## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!



ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. అంతరిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహంతో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సియం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం-4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయంలో తాను చాలా గర్వపడుతున్నానన్నారు. ఇదిలా ఉండగా.. భారత్ త్వరలో గగన్‌యాన్ మిషన్ చేపట్టబోతున్న విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని ఐఎస్ఎస్ నుంచి శుభాన్షు శుక్లా సేకరిస్తున్నారు. ఇస్రో చైర్మన్ వీ నారాయణ్‌తో ఐఎస్ఎస్ నుంచి మాట్లాడారు. యాక్సియమ్-4 భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా ఇస్రో చైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, ప్రయోగాల గురించి వివరించారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను నారాయణ్ నొక్కి చెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు కీలకం కానున్నాయని తెలిపారు. తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాన్షు అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో మద్దతు ఉంటుందని నారాయణ్ ఈ సందర్భంగా తెలిపారు.

# బాబుల్ రెడ్డినగర్ లో కరువైన ప్రాథమిక సౌకర్యాలు




**అధికారుల అలసత్వంతో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు**

**చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తున్నా అధికారుల మౌనం**

**ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు**




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో మౌలిక సదుపాయాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మురుగునీటితో నిండిన రోడ్లు, గుంతలమయమైన మార్గాలు, సరిగా వెలగని వీధి దీపాలు, దోమల బెడదతో ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ సమస్యలన్నింటిని మించి, స్థానిక అధికారుల నుండి కనీస స్పందన కూడా లభించకపోవడంతో కాలనీవాసుల ఆవేదనకు గురి చేస్తుంది. మురుగునీటి పారుదల వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో, మురుగు రోడ్లపైనే పారుతోంది. వర్షాకాలంలో ఇది మరింత దారుణంగా మారి, వీధులన్నీ మురుగునీటి చెరువులను తలపిస్తున్నాయి. ఇది ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమించింది. డెంగ్యూ, మలేరియా వంటి రోగాలకు దోహదపడే దోమల బెడద అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా చిన్న పిల్లలు ఈ వ్యాధుల బారిన పడుతుండటం తల్లిదండ్రులను కలవరపరుస్తోంది. రోడ్ల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది. ప్రతి వీధిలోనూ పెద్దపెద్ద గుంతలు, పగుళ్లు ఉండటంతో వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది నిత్యం ప్రమాదాలకు దారితీస్తోంది. రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో చీకటి దట్టంగా అలుముకుని, ప్రమాదాల తీవ్రతను మరింత పెంచుతోంది. ఈ సమస్యలపై బాబుల్ రెడ్డి నగర్ కాలనీ ప్రజలు సంబంధించిన అధికారులకు పదేపదే ఫిర్యాదు చేశారు. అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, అధికారుల నుండి ఎలాంటి చర్యలు గానీ, కనీసం స్పందన గానీ లభించకపోవడం వారిని తీవ్ర నిరాశకు గురిచేస్తుంది. పౌరుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇస్తే, వెంటనే మా సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు ఆవేదనగా డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల తమ దైనందిన జీవితం దుర్భరంగా మారిందని, తక్షణమే డ్రైనేజీ శుద్ధి, రోడ్ల మరమ్మతులు, దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**కొట్టొచ్చినట్లుగా కనిపిస్తున్న అధికారుల నిర్లక్ష్యం....**

మైలార్ దేవ్‌పల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.స్థానికంగా సమస్యలు తిష్ట వేశాయని అధికారులకు తెలిసినా మౌనం వహించడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ శుద్ధి, రోడ్ల మరమ్మతులు, దోమల నియంత్రణలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా, కాళ్లు అరిగేలా మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టించుకున్న పాపన పోలేదని ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోవాలని, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎల్లలు దాటి ఊరిపై ప్రేమ

**తాను చదివిన స్కూల్‌కి ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాసరెడ్డి తోడ్పాటు**

**ఇందుర్తి-మేడిచందాపురం పాఠశాలకు కుంభం శ్రీనివాసరెడ్డి సాయం**



**నల్గొండ, ప్రభాత సూర్య :** తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు ప్రవాసాంధ్రుడు కుంభం శ్రీనివాసరెడ్డి తోడ్పాటునందిస్తున్నారు. మర్రిగూడ మండలం ఇందుర్తి-మేడి చందాపురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామానికి వచ్చారు. తాను చిన్నప్పుడు విద్యనభ్యసించిన ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. సుదూర దేశాల్లో స్థిరపడినా, సొంత ఊరి పట్ల ఆయనకు ఉన్న మమకారం ప్రతి అడుగులోనూ కనిపించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడిన శ్రీనివాస్ రెడ్డి, స్కూల్‌కు అవసరమైన మౌలిక వసతులు, విద్యార్థులకు యూనిఫాంలు, పాఠశాల ఫర్నిచర్, డిజిటల్ పాఠాలు నేర్పేందుకు అవసరమైన కంప్యూటర్లను స్వయంగా సమకూర్చుతానని హామీ ఇచ్చారు. విద్యార్థులు సురక్షిత, సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునే విధంగా అన్నివిధాలా తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కుంభం శ్రీనివాస్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకుడు అయితగోని యాదగిరి గౌడ్ ఘన సన్మానించారు.. ఎల్లలు దాటి ఎన్నాళ్లు గడిచినా, తల్లిగడ్డ ఊరిని మరచిపోక, తిరిగి వచ్చి సేవ చేయడం నిజంగా అభినందనీయమని యాదగిరి గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్, మాజీ ఎంపీటీసీ సరితనగేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు అశోక్ గౌడ్, గణేష్ గౌడ్, వనం యాదగిరి, రఘు గౌడ్, బుల్లి నరసింహ, లపంగి భిక్షం, ఎండీ యాసిన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. పలువురు గ్రామస్థులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# పరబ్రహ్మ స్వరూపుడు గురుదేవుడు

గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపౌర్ణమి' లేదా 'వ్యాసపౌర్ణమి' అని అంటారు. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృ ష్టమైన సంస్కృతి మనది. గురువు త్రిమూర్తి స్వరూపుడు. బ్రహ్మలా్ఞనాన్ని మనలో పుట్టించి , విష్ణువులా రక్షించి, శివుడిలా అ్ఞనాన్ని తుంచి మంచి చెడులను విశదీకరించి, మానవతా విలువలు, సద్గుణ సంపన్నతలు ఎలా పొందాలో నేర్పుతాడు. గురు పూర్ణిమను పురస్కరించుకుని గురువులను స్మరించడం వల్ల త్రిమూర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. ఆది యోగి, ఆది గురువైన మహా శివుడు ఆషాఢ పౌర్ణమి నాడు, సప్తర్షులకు జానబోధ చేశాడని శివపురాణం చెబుతున్నది. ఆషాఢ పౌర్ణమి దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞాన బోధ చేసిన రోజుగా దత్త చరిత్ర చెబుతుంది. వ్యాస మహాముని ఈ రోజున సత్యవతీ శంతనులకు జన్మించాడని, కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఇదే రోజున వేదాలను ఋక్, యజుస్, సామ, అథర్వణ వేదాలుగా విభజించాడనీ ప్రతీతి. ఈ పుణ్య విశేషాలను పురస్కరించుకుని ఆషాడ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపు కుంటాము. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గదర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి, వివేక జ్యోతిని వెలిగించి, ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే "కృష్ణం వందే జగద్గురుం" అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు.

"దేవానాంచ ఋషీణాంచ గురుంకాంచన సన్నిభం
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం"

నవగ్రహాలలో గురుగ్రహం ఒకటి. దేవగురువు బృహస్పతి. గురు గ్రహానికి బృహస్పతి అని పేరు. సూర్యుని నుండి 5వ గ్రహం గురు గ్రహం. ఇతర గ్రహాల కంటే దీని బరువు రెండున్నరెట్లు ఎక్కువ. ఆంగ్లంలో గురు గ్రహాన్ని జుపిటర్ అని అంటారు. రోమన్ దేవత్కెన జుపిటర్ పేరు మీదుగా దీనికి ఆ పేరు వచ్చింది. గురుగ్రహం తన చుట్టూ తాను తిరిగి రావడానికి 9గం.50 ని.ల పడుతుంది.

# ఏం ఒరగబెట్టారని శాంతి బహుమతి?

ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు శ్వేతసౌధంలో విందు ఇవ్వడం, అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అధికారికంగా ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని సిఫార్సు చేయడం. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే చంచల మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన ట్రంప్ ఇరాన్ లోని మూడు అణ్వస్త్ర స్థావరాలపై (నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్) గత నెల (22-జూన్, -2025) మొదటిసారిగా తయారుచేసి పెట్టుకున్న బంకర్ బ్లస్టర్ బాంబులను ప్రయోగించి ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి తన ప్రమేయం లేకున్నా సినిమాలలో తళుక్కున మెరిసే అతిథి పాత్రవలే వచ్చి ఇరాన్‌లో విధ్వంస రచన చేసి ప్రపంచ రాజకీయాలలో ఓ చెడు ముద్రను వేసుకున్నాడు. దీని ఫలితం బహుశా ఇజ్రాయెల్ పాలకులు గాని, దానికి వంతపాడే అమెరికా అధికార గణం కూడా ఇరాన్‌ను తక్కువ అంచనా వేయడమే. గత ఇరవై ఒక్క నెలలుగా ఇజ్రాయెల్ గాజాలో ఎంతటి నరమేధం సృష్టిస్తుందో ప్రపంచం మొత్తం రెండు కళ్ళు వెడల్పు చేసుకోని చూస్తూనే ఉంది. పాలస్తీనలో ఇప్పటి వరకు (18 జూన్, %-% 2025 నాటికి) 57,800 మంది చనిపోయారని నివేదికలు తెలియజేస్తున్నాయి. వీరిలో అత్యధికంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వీరెవరు ఇజ్రాయెల్ పైకి యుద్ధానికి నేరుగా వెళ్ళినవారు కాదు. అలా అని ఈ ఇరవై ఒక్క నెలల యుద్ధకాలంలో హమాస్ పూర్తిగా తుడిచిపెట్టుకనిపోయిందా అంటే సమాధానం లేని ప్రశ్న. అంటే ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించి ఏం సాధించింది? గాజా ప్రాంతం మొత్తాన్ని నేలమట్టం చేసింది. అక్కడి ప్రజల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇది చాలదన్నట్లుగా ఇరాన్‌పైకి ఆలోచన వచ్చిందే తడువుగా (13 జూన్, 2025 న) దాడికి ఆదేశాలివ్వడం నేతన్యాహు చేసిన రెండో అవివేకపు ఆలోచన. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే త్వరగా లొంగిపోతుంది. అక్కడి పాలకులతో కాళ్ళబేరానికి రప్పించి అణ్వస్త వ్యాప్తి నిరోధక చట్టం (ఎన్‌పిటి) మీద సంతకం చేయించుకోవాలని చూశారు. కానీ వారు అనుకున్నట్లుగా జరుగలేదు. ఫలితంగా రెండు వైపుల పది రోజుల పాటు (23 -జూన్, -2025 వరకు) జరిగిన యుద్ధంలో ఇరాన్ వైపు సుమారు ఎనిమిది వందల మంది, ఇజ్రాయెల్ వైపు వందమంది పౌరులు మరణించినట్లు సమాచారం. ఇక భౌతికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన అంశం. గతంలో ఇజ్రాయెల్ అరబ్ దేశాలతో జరిగిన యుద్ధంలో (1967) కేవలం వారం రోజుల్లోనే గెలిచింది. మళ్ళీ ఇరాన్‌పై అలాగే గెలుస్తామని అనుకోవడం ఇజ్రాయెల్ చేసిన అతి పెద్ద పొరపాటు. ఈ పది రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ రక్షణ కవచం (ఐరన్ డోమ్) ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ మిసైళ్ళ ముందు తలొంచాల్సి వచ్చింది. ఫలితంగా ఈ 77 సంవత్సరాల కాలంలో ఇజ్రాయెల్‌కు జరిగిన నష్టం ఇరాన్‌తో ఈ పది రోజుల యుద్ధంలో జరిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహు అమెరికాను ముగ్గులోకి దించి ఇరాన్‌లోని అణ్వస్త్ర స్థావరాలను ధ్వంసంచేసి సంతృప్తి పడొచ్చు. కానీ దాడికి ముందే (22- జూన్, 2025) ఆయా అణ్వస్త్ర స్థావరాలనునుండి శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ తరలించిందన్నది ఓ వార్త కథనం. వెరసి అదే జరిగినా ఇరాన్ అంతర్జాతీయంగా ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి ఓ గట్టి హెచ్చరికను ఇవ్వగల్గింది. ఇరాన్ జోలికి ఎవరు వచ్చినా అంత తేలిగ్గా వదిలి పెట్టం అనేది ఆ హెచ్చరిక సారాంశం. ఈ అంశంలో ట్రంప్ మళ్ళీ ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కురుర్చింది తానేనని చెప్పి అంతర్జాతీయ మీడియాకు ఓ వార్త సాధనంగా మారగలరు కూడా. ఆపరేషన్ సిందూర్ విషయంలో కూడా అనవసరంగా తలదూర్చి తానే రెండు అణ్వస్త్ర దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిర్చానని పదేపదే లీకులు ఇచ్చి మన నాయకత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేసే ప్రయత్నం చేయడం గమనార్హం. మరి ఇప్పుడు పాకిస్తాన్ అధికార గణం మళ్ళీ ట్రంప్‌ను నెత్తిన పెట్టుకొని నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని మళ్ళీ సిఫార్సు చేస్తుందేమో చూడాలి. ఇది చాలదన్నట్లుగా డోనాల్డ్ ట్రంప్ పేరును తన మిత్ర బృందంతో పాటుగా అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డి కార్డర్ నార్వేలోని నోబెల్ కమిటీకి లేఖ పంపించడం గమనార్హం. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో తన హయాం లో ఎలాంటి యుద్ధాలు, యుద్ధ వాతావరణం ఉండదని చెప్పి వ్యూహాత్మకంగానే ఇజ్రాయెల్‌తో పాలస్తీనాలోని హమాస్ తిరుగుబాటుదారుల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటింపచేసి, ఎన్నికలు పూర్తి అయిన మరుక్షణం నుండే తిరిగి గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టించడం ప్రారంభించింది.అక్కడ 24 గంటల్లో చిన్న పిల్లలకు ఆహారం దొరకకపోతే సుమారు పద్నాలుగు వేలకు పైగా చిన్న పిల్లలు చనిపోతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ, గాజాలో సహాయ చర్యల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంఘాలు చెప్పినా వినకుండా నేటికి కూడా ప్రతిరోజు సుమరుగా 60 మందికి పైగా సైన్యం జరుపుతున్న దాడిలో చనిపోతూనే ఉన్నారు. మరి ఇవన్నీ అమెరికా అధ్యక్షుడికి తెలియకుండా జరుగుతున్నట్లేనా? దీనికి తక్షణం పెద్దన్నగా ఇజ్రాయెల్‌ను ఒప్పించి శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి గాజా/పాలస్తీనా పునర్నిర్మాణం దిశగా అడుగులు వేయాలి. అలాగే ఐక్యరాజ్య సమితి (యుఎన్ఒ) 1948లో చేసిన ఇజ్రాయెల్ ఏర్పాటుతో పాలస్తీనాకు కేటాయించిన భూభాగాన్ని అగ్రరాజ్యం (అమెరికా) ఇజ్రాయెల్, యురోపియన్ యూనియన్ దేశాలు పాలస్తీనా ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చొరవ తీసుకొని ముందడుగు వేయాలి. తద్వారా పశ్చిమాసియాలో నిత్యం రగిలే రాచపుండు మాదిరిగా ఉన్న పాలస్తీనా సమస్యకు శాశ్వతంగా తెరపడుతుంది. ఇక రెండవది ఒక వైపు నాటోసభ్య దేశాలు, అలాగే యురోపియన్ యూనియన్ దేశాలతో ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ అగ్రరాజ్యం పరోక్షంగా ఉక్రెయిన్ %-% రష్యా మధ్య యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ వుంది.గత రెండున్నర సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య యుద్ధం జరగడానికి పరోక్ష కారణం అగ్రరాజ్యమే. దీనినంతటినీ ప్రపంచం గమనిస్తూనే ఉంది. ఈ యుద్ధాన్ని కూడా వెంటనే విరమించేలా డొనాల్డ్ ట్రంప్ క్రియాశీలక పాత్ర పోషించాలి. అలాగే తక్షణమే ఉక్రెయిన్ దేశానికి నాటో సభ్యదేశాలతోపాటు అమెరికా కూడా ఆయుధాల సరఫరా నిలిపివేస్తే యుద్ధం నిలిచిపోతుంది. ఈ విషయంలో కూడా అగ్రరాజ్య అధ్యక్షుడిగా ట్రంప్ చొరవ తీసుకొని ఆయుధాల సరఫరా నిలిపివేయాలి. మూడవ అంశం అగ్రరాజ్యానికి (అమెరికా) ఉగ్రవాద నిర్మూలనే పెద్ద ఎజెండా అయినప్పుడు మన దేశంతో స్నేహం, పొరుగుదేశం (పాకిస్తాన్)తో ఒప్పందాలు ఇలాంటి ద్వంద్వ నీతిని అగ్రరాజ్యం అవలంబించడం మొదటి నుండి వస్తున్నదే. ఇది యావత్ ప్రపంచంలోని మేధావులను తొలుస్తున్న ప్రశ్న. అలాగే ఇజ్రాయెల్ యెమెన్ దేశంతోనూ, సిరియాలోను చేస్తున్న దాడులు వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ అగ్రరాజ్య అధ్యక్షుడిగా ప్రపంచ పెద్దన్నగా పిలువబడే డొనాల్డ్ ట్రంప్ చేయగలడా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న! ఏదీఏమైనా ట్రంప్‌ను ఏరికోరి తెచ్చుకున్న అమెరికా ప్రజలకు మిగిలిన మూడున్నర సంవత్సరాలు అమెరిక సమాజానికి, ప్రపంచానికి ఎలాంటి సందేశం ఇస్తాడో చూడాలి. మొత్తానికి డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వడం అనేది ఈ శతాబ్దపు జోక్ మాత్రమే!

# కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి





### రైతు, కార్మిక , ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**భూదాన్ పోచంపల్లి, జూలై 09( ప్రభాత సూర్య )** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం తక్షణం నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, వ్యవసాయోత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి రోజు కూలీ రూ. 600 ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేసినారు. బుధవారం కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లి పట్టణంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన వందలాది మంది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి భువనగిరి చౌరస్తాలో రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించిన అనంతరం సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు, స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు



రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేసి నెలవారి కనీస పెన్షన్ రూ. 9 అందించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలకు సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని, జాతీయ పెన్షన్ పథకం, ఏకీకృత పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని అన్నారు. బోనస్, ప్రావిడెంట్ ఫండ్ చెల్లింపులకు సంబంధించిన పరిమితులన్నింటినీ తొలగించాలనీ, గ్రాట్యుటీ పరిమాణాన్ని పెంచాలని కోరారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలకు దరఖాస్తు చేసిన 45 రోజుల్లో రిజిస్టర్ చేయాలని డిమాండ్ చేశారు.

ధరల పెరుగుదలను నియంత్రించి ఆహారం, మందులు, వ్యవసాయ వనరులు, యంత్రాలు వంటి అత్యవసర వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోలియం ఉత్పత్తులు, వంట గ్యాస్ పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలని, ఆహార భద్రతకు హామీ ఇచ్చి ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పర్చాలని డిమాండ్ చేసినారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని అన్నారు. ఎరువులు , విద్యుత్ సబ్సిడీలపై రైతులకు చట్టపరమైన హామీ ఇవ్వాలని అన్నారు. సమగ్ర రుణ మాఫీ, పంట బీమా పథకాలు అమలు చేయాలని, చారిత్రిక రైతుల ఆందోళనను నిలిపివేసిన సమయంలో ఎస్కే ఎమ్క కు కేంద్ర ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసినారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో పెట్టాలని, అందరికీ ఉచిత విద్యా, వైద్యం, నీరు, గృహవసతి అందించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట రామచంద్రారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాద్ విష్ణు రైతు సంఘం నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్ మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ అంజమ్మ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బాబు స్వామి శంకర్ ఉపేందర్ అంగన్వాడి ఉద్యోగులు వసంత పారిజాత శోభ కవిత భవన నిర్మాణ సంఘం నాయకులు లింగయ్య నరేష్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు సత్తయ్య ధనుంజయ ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి సిఐటి నాయకులు బుగ్గ లక్ష్మయ్య గూడూరు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీ పొలిటికల్ జేఏసీ మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య



**చౌటుప్పల్.జులై 9.ప్రభాత సూర్య:** తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా గట్టు మొగలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమిస్తున్న బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ హక్కుల కోసం తన వంతు కృషి చేస్తాన్నారు.తన ఎన్నికకు సహకరించిన పట్టభద్రుల శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న కు , తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుధగాని హరి శంకర్ గౌడ్ కు ,రాష్ట్ర సమన్వయకర్త బంధారపు నరసయ్య గౌడ్ కు , నియోజకవర్గ నాయకులు జేట్ట కృష్ణ లకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలపారు .

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి:ఎండి జాంగిర్





**చౌటుప్పల్. జులై 9. ప్రభాతసూర్య:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ అన్నారు.జూలై 9 బుధవారంన జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె చౌటుప్పల్ కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుండి బయలుదేరి తగడపల్లి రోడ్డు బస్టాండ్ మీదుగా ఆర్డిఓ ఆఫీస్ వరకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం అనంతరం ఆర్టీవో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున కార్మిక సమస్యలపై నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికులు స్వాతంత్రం రాకముందు సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసిన బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మెప్పు పొందుతున్నదన్నారు. కార్మికులు కన్నెర్ర చేసి దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారన్నారు. ఇకనైనా బిజెపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,ఎలాంటి కాలయాపన చేయకుండా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిచో కార్మికులు సమరశీల పోరాటాలకు వెనుకాడకుండగా కార్మిక కర్షక సంఘటిత అసంఘటిత కార్మికులతో పెద్ద ఎత్తున కదిలి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి గద్దె దిద్దుతామని హెచ్చరించారు. అనంతరం ఆర్డిఓ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,గడ్డం వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి సైదులు,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కురుపెద్ద శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, పిల్లి శంకరయ్య, రాయగిరి కృష్ణయ్య, మాంద్ర శీను, పిల్లి శంకరయ్య, జొన్న కంటి దేవయ్య, కొండ శ్రీశైలం, కల్వకుంట్ల శివకుమార్, తిగుల రమేష్, మంద్ర కోటయ్య, బండా నరసింహ,ఎం యుగంధర్ రెడ్డి, ఆకుల ధర్మయ్య,పల్లె మధు కృష్ణ, సుజాత,చంద్రకళ,ఉగ్గు మారమ్మ, సుజాత, చంద్రకళ,మల్లమ్మ, జ్యోతి, కార్మికులు పాల్గొన్నారు.

# ట్రినిటీ పాఠశాలలో రెడ్ కలర్స్ డే వేడుక





### -ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణరావు,

### -ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల

**చౌటుప్పల్.జులై 9.ప్రభాత సూర్య:** పిల్లలను మంత్రముగ్ధుల ను చేసే రంగుల రాజ్యాన్ని పరిచయం చేయడమే రెడ్ కలర్ డే వేడుక ప్రత్యేకత అని ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో బుధవారం రెడ్ కలర్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు మాట్లాడు తూ.. ఎరుపు రంగు ప్రేమ, సునీతత్వం, ఆనందం,బలం, నాయకత్వం, సంకల్పం అనే అర్థాలతో ముడిపడి ఉందన్నారు.ఎరుపు రంగు చర్య,విశ్వాసం, ధైర్యాన్ని సూచిస్తుందని విద్యార్థులకు తెలిపారు. ఎరుపు రంగు వస్తువులతో ఆడుకోవడం ద్వారా పిల్లలు చేతి కదలికలు, సమన్వయ నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు.

**-రెడ్ డే వేడుక పిల్లల్లో సృజనాత్మకతను పెంచుతుంది:డాక్టర్ఉజ్జిని మంజుల**

రెడ్ డే వేడుకల్లో పాల్గొనడం ద్వారా పిల్లలు బృంద స్ఫూర్తిని నేర్చుకుంటారన్నారని, ఎరుపు రంగుతో సంబంధం ఉన్న కార్యకలాపాలు పిల్లల సృజనాత్మకతను పెంచుతాయని ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల అన్నారు. ఎరుపు రంగు దుస్తులను విద్యార్థులు ధరించి ఆడుకోవడం ద్వారా ఈరోజు సంతోషంగా ఉంటారని అన్నారు. ఎరుపు రంగు బలం, నాయకత్వం, సంకల్పానికి కూడా ప్రతీకని విద్యార్థులు వీటిని కూడా నేర్చుకుంటారని అన్నారు. విద్యార్థులు ఎరుపు రంగు దుస్తులను ధరించి అలరించారు. ఉపాధ్యాయులు ఎరుపు రంగులో ఉండే కూరగాయలను, పండ్లను విద్యార్థులకు పరిచయం చేశారు.ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బికృష్ణారావు, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల, సమన్వయకర్తలు పి అనూష,చందన, జ్యోతి, ప్రీతి,లక్ష్మీ,ప్రియ, నీరజ, శివాని, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

### -నా నేలకొండపల్లి అభివృద్దే నా లక్ష్యం

### -కొడవటికంటీ శివయ్య

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** నేలకొండపల్లి సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని నేలకొండపల్లి వాసి పూజారి కొడవటికంటీ శివయ్య కోరారు. నేలకొండపల్లి గ్రామ వాసి స్థానిక పూజారి శివయ్య ఈసారి నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ బరిలో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్థానికుడిని ప్రజల సమస్యలు తెలిసిన వాడిని ప్రజల మధ్యలో తిరిగిన వాడిని నేలకొండపల్లి సర్పంచ్ గా ఒకే ఒక్కసారి అవకాశం ఇవ్వండి నా నేలకొండపల్లి ని ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తానని అంటున్నారు. ఈసారి నేలకొండపల్లి సర్పంచ్ బరిలో దిగటం ఖాయమని మా ప్రతినిధితో తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరిస్తానని ఎలాంటి సర్టిఫికెట్స్ దరఖాస్తు చేసిన 48 గంటల్లో దరఖాస్తు దారుల ఇంటికి పంపిస్తానని ఇంటి నిర్మాణం అనుమతులు ఒక్క రోజులో మంజూరు చేసేలా చూస్తానని గ్రామ ప్రజలకు ఎలాంటి పారిశుద్ధ్యం డ్రైనేజీ సమస్య రాకుండా వెంటనే పరిష్కరిస్తానని గ్రామ ప్రజల కోసం ఉచితంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి మినరల్ వాటర్ సౌకర్యం కల్పిస్తానని నేలకొండపల్లిలో బస్టాండ్ నిర్మాణము అభివృద్ధి తో పాటు పిఎస్సార్ సెంటర్ పాత బస్టాండ్ సెంటర్లలో బస్సు షెల్టర్లు నిర్మిస్తానని గ్రామ పంచాయతీలో నలువైపులా సెంట్రల్ లైటింగ్ సిస్టం అందుబాటులో తీసుకొస్తానని పాత బస్టాండ్ నుండి పెట్రోల్ బంక్ వరకు భక్త రామదాసు ధ్యాన మందిరం వైపు విశాలమైన రోడ్డు నిర్మాణం కోసం కృషి చేస్తానని ఎస్సీ కాలనీ ఎస్సీ బీసీ కాలనీలలో సీసీ రోడ్డు సైడ్లు డ్రైనేజీలు నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇస్తున్నారు. నేలకొండపల్లిలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం కు నూతన భవనం నిర్మించేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ నేలకొండపల్లిలో 14 వార్డులలో పర్యటించి ప్రజా సమస్యలు తీర్చుతానని తెలిపారు. నేను పుట్టిన నా నేలకొండపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మాత్రమే సర్పంచ్ గా కావాలనుకుంటున్నానని ప్రభుత్వ సొమ్ము రూపాయి కూడా నాకు అవసరం లేదని కుల మతాలు వర్గ విభేదాలు లేకుండా మీ అందరి వాడిగా నాకు అవకాశం కల్పించాలని మా నేలకొండపల్లి వాసులకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. నేలకొండపల్లి అభివృద్ధి కావాలంటే నన్ను ఎన్నుకోవాలని ప్రజలను వేడుకుంటున్నారు.



## విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి



**సంస్థాన్ నారాయణపుర%శీ%, జూలై 09( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర%శీ% మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన ప్రిన్సిపాల్ బి. మాతేశ్వరి. ఈ సందర్భంగా విద్యార్థి కౌన్సిలర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్కు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజంలో పాలు పంచుకోవాలని కోరారు, అదేవిదంగా డ్రగ్స్ అమ్మేవారు విద్యార్థులను, గ్రామాల్లోని యువత నే లక్షంగా చేసుకొని వారి స్వలాభం కోసం విక్రాయించటం జరుగుతుంది. కావున ప్రతి విద్యార్థి అప్రామతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఎం.మాదవి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు

కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రభాత సూర్య) :** శంషిగుడా, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చు అనే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు లించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నించించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డి ఏ లు విడుదల చేసి, పి ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలి..

౨ టి ఎస్ యు పి ఎఫ్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రభాత సూర్య) :** ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డి ఎ లు, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని టీఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం కుకట్ పల్లి మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుకట్ పల్లి, దయర్ గూడ, వివేకా నగర్, కెపిహెచ్బి, తదితర పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు.ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లు భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటును నిబంధనల పద్ధతిలో నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు విట్టల్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మస్తాన్, టి ఎస్ యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యండి

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రభాత సూర్య) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలలో భాగంగా మేరా యువభారత్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 :30 నిమిషాలకు రక్తదాన శిబిరంను ఆల్విన్ కాలనీ డివిజన్, భూదేవిహిల్స్ కాలనీ, ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ,ఎన్ రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ విచ్చేస్తున్నారు అన్నారు. కావున రక్తదానం ప్రాణదానం అనే మహోత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణదాతలు కావాలని యువతను కోరుతున్నాను అన్నారు. అలాగే బిజెపి నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు, రామచందర్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కై సంఘటితంగా గళం విప్పిన కార్మికలోకం

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్




**బాలానగర్, జులై 09 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిఫిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టీ యు స్పిందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారు అని, దాంట్లో భాగంగా నే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని అన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుంది. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని చెపుతుంటే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం చెసారు. ఇది కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గ మంటున్నాయి ధరలకు తగ్గట్లు గా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు. స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షం లో బీజేపీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీ లు తగిన బుద్ధి చెప్పే వరకు ఊరుకోరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీఐటీయూ నుండి అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ,డివై ఎస్ ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం






వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య

**భువనగిరి, జూలై 09( ప్రభాత సూర్య):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. మండలంలోని చీమల కొండూరు, పెంచికల్ పహాడ్ ,నందనం, గ్రామాలలో ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో గ్రామీణ నిరసనలు తెలియజేయడం జరిగింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రజలపై భారాలు మోపి ఇబ్బంది పెడుతున్నది, అదేవిధంగా చట్టంలో ఉన్న 44 లేబర్ కోడ్లను 4గా..సవరణ చేసి కార్మికులకు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ద్వారా వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితి మెరుగుపడుతున్న దశలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది. అందులో భాగంగా మోడీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్లో కోత విధించినది అదేవిధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో 10 గంటల పనిని అమలు చేస్తున్న పరిస్థితి ఉన్నది ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేసి వారికి ఈఎస్ఐ పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సిలువేరే ఎల్లయ్య, కొండాపురం యాదగిరి, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బోడ ఆంజనేయులు ప్రజానాట్యమండలి మండల అధ్యక్షురాలు కొల్లూరు శ్రావణి, రైతులు మంగ మల్లేష్ జీడికపల్లి ఎల్లయ్య బిక్షపతి రావుల అంజయ్య మల్లేష్ కొల్లూరి సిద్దిరాజు ఇక్కిరి సోములు మారాను ప్రభాకర్ వ్యవసాయ కార్మికులు పల్లెర్ల పోచయ్య మంగ పాండు సిహెచ్ సత్యనారాయణ గోపి సాయిలు బి సుభాష్ జే ఐలయ్య టి రాజు కే మల్లేష్ వి యాదయ్య వీ రాంబాబు ,నాగులు, చంద్రయ్య సుగుణమ్మ ,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడుతున్నాయి..



బిఏసీపీ నరేష్ రెడ్డి

**బాలానగర్, జులై 09 (ప్రభాత సూర్య) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రంగారెడ్డి నగర్ హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీకెమెరాలను బుధవారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు తోకలసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన పలువురిని ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాలానగర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, స్థానికులకు, భక్తులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, సరళ, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

38 సంవత్సరాల తరువాత ఆత్మీయ కలయిక



**రంగారెడ్డి,జూలై 9( ప్రభాత సూర్య):** రంగారెడ్డి జిల్లా హయత్నగర్ మండలంలోని తారామతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987బ్యాచ్ పూర్వ విద్యార్థులు 38 సంవత్సరాల తరువాత మంగళవారం స్థానిక ఫంక్షన్ హాల్ లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారూ. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పూర్వవిద్యార్థులు అందరు హాజరయ్యారు.38 సంవత్సరాల తరువాత కలయిక ద్వారా ఒకరికొకరు ఆత్మీయ అలింగనం చేసుకున్నారు.బాల్య మధురస్మృతులు గుర్తుచేసుకున్నారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు దుర్గాదాస్ ను సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. స్వర్గస్తులైన గురువులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు దూడల రమేష్ గౌడ్, దూడల ఈశ్వర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, మూలం లక్ష్మినారాయణ, మూల సుధాకర్, మూల మహేష్,రంగా వెంకటేష్, బలవంత్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఉపేందర్, బ్రహ్మ చారీ, శ్రీనివాస చారీ, ఊర్మిళ, రమాదేవి, విజయలక్ష్మి, జుబేదా, మురారి, బాలరాజు, వీరేశం, వెంకటేష్, గడ్డం ఉపేందర్, విజయ్ కుమార్, వీరస్వామి, రమేష్, బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ కల్లు తాగడం వల్ల అస్వస్థతతో చికిత్స పొందుతున్న సత్యనారాయణ ను పరామర్శించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రభాత సూర్య) :** రాందేవ్ రావు హాస్పిటల్ లో కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న సత్యనారాయణను జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పరామర్శించి, ఆస్పటల్ సీఈఓ యోబు ని కలిసి పరిస్థితులను తెలుసుకున్నారు. 12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతతొ తమ హాస్పిటల్ కి వచ్చారని వారిలో 11 మందిని నిమ్స్ హాస్పిటల్ కి తరలించామని ఒకరికి వైద్యం చేస్తున్నామని వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు యోబు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కల్తీకల్లు, గంజాయి యొక్క ప్రభావం పేద ప్రజల పై, యువతపై అధికంగా ఉందని ఆబ్కారి వ్యవస్థ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అక్రమంగా కల్తీ కల్లు, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారికి ఎటువంటి రాజకీయ అండ ఉన్నా వారి పై కఠిన చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై నిఘా ఉంచుకోవాలని కోరారు. కల్తీ కల్లు అమ్మిన వారిని పోలీసు అధికారులు వెంటనే అరెస్టు చెయ్యాలని అట్టి కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఎటువంటి రాజకీయ వత్తిడిలతో దోషులను వదిలేస్తే జనసేన పార్టీ ఉపేక్షించదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బ తదితరులు పాల్గొన్నారు.

# మాసబ్ చెరువు నాలా పూడికతీత సర్వే చేయాలి

### ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి
### నాలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు
### హైడ్రా చీఫ్ రంగనాథ్



**తుర్కయంజాల్, జూలై 09, ప్రభాత సూర్య:** మాసబ్ చెరువు నాలా పూడికతీత పూర్తిస్థాయిలో జరగకపోతే భవిష్యత్తులో కాలనీలు మునిగిపోయే పరిస్థితి ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మాసాబ్ చెరువు నాలాను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాసబ్ చెరువు నాలా పూడికతీత పూర్తి స్థాయిలో జరగకపోతే వచ్చే సంవత్సరానికి పలు కాలనీలు మునిగిపోయే పరిస్థితి ఉందని అన్నారు. హైడ్రా చీఫ్ రంగనాథ్ మాట్లాడుతూ.. స్థానిక మాసబ్ చెరువు పై నుంచి దిలావర్ ఖాన్ చెరువుకు వచ్చే నాలా కిలోమీటర్‌కు పైగా కబ్జాకు గురి అయిందని అన్నారు. చెరువులు, కుంటలలో నిర్మాణాలు చేపడితే కొద్దిగా తవ్విన నీరు వచ్చి ఇబ్బందులు తలెత్తుతాయని, మాసబ్ చెరువు నుంచి పెద్ద అంబర్‌పేట మీదుగా మూసీ వరకు గల 7 కిలోమీటర్ల నాలాను ఇప్పటికే డ్రోన్ ద్వారా మ్యాపింగ్ చేసినట్లు ఆయన తెలిపారు. డ్రోన్ మ్యాపింగ్‌లో కూడా నాలా వెడల్పు తక్కువైన ప్రాంతాలను గుర్తించామని తెలిపారు.
తుర్కయంజాల్ ప్రాంతం అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి ఇప్పుడు సరైన టైంలో నాలాను శుభ్రం చేయకపోతే భవిష్యత్‌లో నాలాను పూడికతీత తీసే పరిస్థితి కూడా ఉండకపోచ్చునని వారు అన్నారు. నాలాను సరైన సమయంలో పూడికతీత తీయడం ద్వారా వరదల ద్వారా జరిగే నష్టాన్ని నివారించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ హరిత ధనరాజ్ గౌడ్, నాయకులు బచ్చిగళ్ళ రమేష్,బొక్క వంశీధర్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె జయప్రదం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను

# వెంటనే రద్దు చేయాలని నినదించిన కార్మిక వర్గం





**సీఐటీయూ**

**తుర్కయంజాల్, జూలై 09, ప్రభాత సూర్య:** పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ, రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్ ల పిలుపుమేరకు నేడు దేశ వ్యాప్త సమ్మె సిఐటియు ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో విజయవంతమైంది మొదటగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి వందలాది మంది కార్మికులతో నాగార్జునసాగర్ రహదారిపై పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సాగర్ రహదారిపై అర్ధగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో సీఐటీయూ మున్సిపల్ నాయకులు యం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మర్చి సంపన్న వర్గాల ప్రయోజనాలకు ఊడిగం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యంగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి వాటిని




అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు లేబర్ కోడ్ లు గనుక అమలు అయితే దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చడమేననీ అన్నారు. దేశంలో రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా వివిధ రంగాల కార్మికులు కనీస వేతనాలు రూ. 26వేలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాలని అమలు పెద్ద ఎత్తున పోరాడుతుంటే మరోవైపున బిజెపి ప్రభుత్వం మాత్రం కార్మికుల పని గంటల మీద కనీస వేతనాల చట్టం మీద ఇతర చట్టబద్ధమైన సౌకర్యాల మీద తీవ్రమైన దాడి చేస్తూ పరిశ్రమల యాజమాన్యాలకు అనుకూలమైన విధానాలను తీసుకురావడం విడ్డూరమని అన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలలో ఎక్కడ ఉద్యోగాలు ఇచ్చింది లేదన్నారు లేబర్ కోడ్ ల అమలులో భాగంగా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 8 గంటల నుండి 12 గంటలు పని చేసేందుకు యాజమాన్యాలకు ఉపయోగపడే పద్ధతుల్లో ఇటీవల జీవో నెంబర్ 282 ను తీసుకురావడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే కార్మికుల నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు కార్మికులు నిర్వహిస్తున్న ఈ సమ్మెకు సంఘీభావంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బావికాడి శంకర్ ఆల్ ఇండియా లాయర్ యూనియన్ రంగారెడ్డి జిల్లా నాయకులు కే అరుణ్ కుమార్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏ భాస్కర్ రెడ్డి పీ జంగయ్య లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ నాయకులు జె ఆశీర్వాదం,ఐ భాస్కర్,కే శారద, బి శంకరయ్య, పి శ్రీనివాసులు,ఎన్ యాదగిరి, మాధవరెడ్డి, సత్యం, జాఫర్ భాయ్, సాయి, మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మేతరి దాసు, శీలం నగేష్,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి నేత

### 30 వేల రూపాయలు ఆర్థిక సాయం
### అందజేసిన గద్దె యాదగిరి

**గండిపేట్,: సూర్య ప్రతినిధి** కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండేందుకు తాము ఎప్పుడూ ముందుంటానని మార్కండేయ నగర్ సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి, పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణలు అన్నారు. బుధవారం మార్కండేయ నగర్ శ్రీ సత్య సాయి పొదుపు సంఘం ఆవరణలో సంఘ అధ్యక్షులు సమక్షంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.30 వేలను అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలను ఆదుకోవడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. మార్కండేయనగర్ లో నివాసం ఉండే పవన్ కొన్ని సంవత్సరాలుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. కాలనీలో ఎవరైనా ఆర్థిక సాయం చేయాలని కోరడంతో సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి ముందుకు వచ్చి ఈ ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిరుపేదలను అందుకోడానికి మా సంఘం నుంచి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్, సత్య సాయి పొదుపు సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సంఘం సభ్యులు కంది అశోక్, శిరందాస్ నరేందర్,గంజి ధనుంజయ్, బి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.....



## దామెర భీమనపల్లిని ఎంపిటిసి పరిధి చెయ్యాలి - దోమల వెంకన్న యాదవ్



**మర్రిగూడ(ప్రభాత సూర్య):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల పునర్వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ (ఎంపీటీసీ) డీలిమిటేషన్ కు సంబంధించిన షెడ్యూల్‌ను జారీని వెంటనే అమలు చెయ్యాలని, టీడీపీ మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకటయ్య అన్నారు. 2400పై చిలుకు ఓట్లు వున్న దామెరభీమనపల్లి గ్రామ పంచాయతీని, ఏ గ్రామ పంచాయతీతో సంబంధం లేకుండా, ఎంపీటీసీ పరిధిని చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో దామెరభీమనపల్లితో పాటు కమ్మగూడ, రెండు తండాలు కలిపి గ్రామపంచాయతీగా ఉన్నాయని, ప్రస్తుతం ఖమ్మగూడ, రెండు తండాలు కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు జరిగిందని, కావున మండల అధికారులు విచారణ చేసి, ఒక్క దామెర భీమనపల్లిని ఎంపీటీసీ పరిధిని చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మోహిన్ పాషా, అంబళ్ల రవిగౌడ్, కర్నాటి వీరేష్ గౌడ్, గొడ్డటి మల్లేష్ యాదవ్, కొప్పు బాలయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి





**మర్రిగూడ (ప్రభాత సూర్య)** పాఠశాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకొని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బగార రైస్ చికెన్ భోజనం అందించిన విద్యార్థి నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు ఈ సందర్భంగా బుధవారం దామెర భీమనపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల ను ఆయన గ్రామ విద్యార్థి, యువజన నాయకులతో కలిసి సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిలివేరు విష్ణు మాట్లాడుతూ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ప్రధానోపాధ్యాయునిగ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎం,ఈ, ఓ. బిట్టు శ్రీనివాస్ యొక్క విద్యార్థుల పట్ల పర్యవేక్షణ లోపించిందని ప్రతి రోజు పాఠశాల కు మొదటగా హాజరై రిజిస్టర్ లో సంతకం చేసి ఎం, ఆర్, సి లో ఇతర పనులను చూసుకోవాలి కానీ ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి చుట్టం చూపు లాగ ఎన్నడో ఒక నాడు ఇష్టానూసారంగా పాఠశాలలో కనిపించిపోవడం విడ్డురంగా ఉన్నదని అన్నారు ఇలా అయితే విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు ఒక వేల ఇక్కడ వృత్తి నిర్వహించుటకు ఇష్టం లేకపోతే ఇష్టం ఉన్న చోట పని చేయవొచ్చని అన్నారు కానీ విద్యార్థులకు అన్యాయం జరిగే విదంగా వ్యవహారిస్తే సహించేది లేదని అన్నారు , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు ,ఈ సందర్బంగా ఆయన తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బగార రైస్ చికెన్ భోజనం అందించారు వారితో కలిసి భోజనం చేసి విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చిన నిర్భయంగా నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులందరికి నేను అండగా ఉంటానని అన్నారు బాలికలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విదంగా కృషి చేస్తానని అన్నారు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లి దండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి నాణ్యమైన విద్య కై పోరాటాలు నడపడమే నా లక్ష్యమని అన్నారు ఇప్పటికైన విద్యార్థుల తల్లి దండ్రులు ఆలోచన చేసి అధిక పీజులు కట్టుకుంటూ ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించి బలోపేతం చేయాలని కోరారు. ఆయన వెంట నడిమింటి శ్రీను, నడిమింటి రవి, చిలివేరు గిరి, భద్రగోని శ్రీకాంత్, నడిమింటి జగదీశ్, కర్నాటి వీరేష్ గౌడ్, చెక్క రమేష్, కర్నాటి శివ గౌడ్, జిల్లా స్వామి, జిల్లా బాలాజీ, కర్నాటి నాగరాజు గౌడ్, సయ్యేద్ బాబర్, శివరాం, చిలివేరు అనిల్ కుమార్, బెల్లంకొండ రాకేష్ గౌడ్, పవన్, గొడ్డటి నర్సింహా, ఎల్గాపల్లి మారయ్య, మరియు తదితరులు ఉన్నారు.

## కల్తీ కల్లు బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ :** కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయు. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం. బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారని అన్నారు.
కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధితులకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అధికారుల నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది.. కల్తీ నివారించాల్సిన వారు పట్టించుకోవడం లేదు. పది వేల కోట్లు ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లు అయ్యింది. ఎక్కువ అమ్మాలని డిపార్ట్మెంట్ ఒత్తిడి తెస్తుంది. ఎక్సైజ్ మీద వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.



# ప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా.. సెకండ్ హీరో అని చెప్పి మోసం చేశారన్న నటుడు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాజా సాబ్. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాతో పాటు సలార్ 2, కల్కి 2, హనూ రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్స్ జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ప్రభాస్ సినిమాలన్నీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలకు రెడీ అవుతున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఆయన సినిమా కోసం ఈగర్ గ ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ నటించిన సినిమాల్లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్.. దశరద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీలో ప్రభాస్ స్టైలిష్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నాడు. కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ప్రభాస్ సినిమాలో నటించి తప్పు చేశా అని ఓ నటుడు అన్నారు. ఇంతకూ అతను ఎవరో తెలుసా.? బుల్లి తెర నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న నటుల్లో సాగర్ ఒకడు. మొగలిరేకులు' సీరియల్ తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సాగర్. ఇప్పుడు ఆయన హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాగర్ నటిస్తున్న ది 100 సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో సాగర్ మాట్లాడుతూ.. షాకింగ్ విషయం తెలిపాడు. మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడిగా కనిపించాడు సాగర్. అయితే ఆ సినిమాలో తనకు సెకండ్ హీరో పాత్ర అని చెప్పారని.. తీరా సినిమా తీరా సెట్‌కి వెళ్లాక చాలా సీన్లు కట్ చేసేసి చిన్న పాత్ర చేశారని సాగర్ అన్నారు. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకు 15 రోజులు డేట్స్ ఇచ్చా.. కానీ రెండు మూడు రోజులు నాపైన సీన్స్ తీయలేదు.. అప్పుడు నేను వెళ్లి అడిగా రేపటి నుంచి ఉంటాయి అని చెప్పారు. తీరా సీన్స్ చేసే టైంలో నేను డైరెక్టర్ ను అడిగా .. కొన్నిసార్లు క్యారెక్టర్స్ మారుతుంటాయి అర్థం చేసుకోండి అని చెప్పారు. దాంతో నేను చేయను అని వచ్చేశా..



# కొత్త సినిమా అనౌన్స్ చేసిన స్టార్ బాయ్ సిద్దు.. టైటిల్ అదిరిపోయిందిగా..


'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.



# టాలీవుడ్‌లో నెపోటిజం.. ఇక్కడ పనిచేయవు.. మంచు మనోజ్ కామెంట్స్!

సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపించే పదం నెపోటిజం. ఈ పదం ఇటీవల సినీ పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తోంది. ఈ పదానిరి అర్థం మరి సింపుల్‌గా చెప్పాలంటే.. తన కుటుంబం బ్యాక్‌గ్రౌండ్ అండతో స్టార్‌గా ఎదగడమే. ఒక రకంగా బంధుప్రీతి అన్నమాట. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు అలానే వచ్చినప్పటికీ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన ఎదిగిన వాళ్లు కూడా ఉన్నారు. అలా ఎదిగిన వారిలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. అయితే తాజాగా నెపోటిజంపై హీరో మంచు మనోజ్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. సుహాస్ హీరోగా వస్తోన్న ఓ భామ అయ్యో రామా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మంచు మనోజ్ మాట్లాడారు. యూట్యూబ్‌తో కెరీర్ మొదలుపెట్టి హీరో స్థాయికి చేరుకోవడం అంటే మామూలు విషయం కాదని సుహాస్‌పై ప్రశంసలు కురిపించారు. తాను కూడా నెపో కిడ్‌నే అని.. కానీ టీమ్ అంతా కష్టపడితేనే మూవీ సక్సెస్ అవుతుందని తెలిపారు. అయితే టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల ఇంటర్వ్యూలో నెపోటిజం గురించి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గానే మంచు మనోజ్ మాట్లాడి ఉంటారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ..'నేను కూడా నెప్టో కిడ్‌నే. అయితే ఇక్కడ ఆ పప్పులేం ఉడకవు. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే సినిమాల్లో వస్తారంటే అది ఒక రకంగా హెల్ప్ అవుతుంది. నేను కూడా అలానే వచ్చా. నెప్టో కిడ్‌గా చెబుతున్నా.. ఇక్కడ అలాంటివి పనిచేయవు. ఎవరైనా దేకాల్సిందే. ఒక సినిమా సక్సెస్ అనేది.. పెద్ద స్టార్ చేశారా? ఎంత డబ్బు అనేది ముఖ్యం కాదు.. సినిమా ఎప్పటికీ సినిమానే. మనస్ఫూర్తిగా మనం కష్టపడి పనిచేస్తే సినిమా సక్సెస్ అవుతుంది.' అని అన్నారు. కాగా.. మాళవికా మనోజ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రామ్ గోదాల డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఈ చిత్రం ఈ నెల 11న థియేటర్లలో విడుదల కానుంది.

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు. సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.